www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -04 గురువారం 16 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## 'డీలిమిటేషన్'ను వ్యతిరేకిస్తాం

### మహిళా రిజర్వేషన్‌కు ఓకే

### ఇండియా వేదిక నిర్ణయం

**న్యూఢిల్లీ , (ప్రజావినికిడి):**
కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువస్తున్న డీ లిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును వ్యతిరేకించాలని ఇండియా వేదిక పార్టీలు నిర్ణయించాయి. రాజ్యసభలో



## బీహార్ ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణం

**పాట్నా ,(ప్రజావినికిడి): బీ**హార్ నూతన ముఖ్యమంత్రిగా బిజెపి నాయకులు సామ్రాట్ చౌదరి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. పాట్నాలోని లోక్‌భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సామ్రాట్ చౌదరి చేత గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే, జెడి(యు) సీనియర్ నాయకులు బిజేంద్ర ప్రసాద్ యాదవ్, విజయ్ కుమార్ చౌదరీ కూడా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బహుశా ఈ ఇద్దరు నాయకులు ఉపముఖ్యమంత్రులుగా వ్యహరిస్తారని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్య మంత్రి నితీష్‌కుమార్‌తో పాటు బిజెపి జాతీయ అధ్యక్షులు నితీన్ నబిన్, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, బిజెపి, జెడి(యు) నాయకులు పాల్గొన్నారు.




## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ

### ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం

### వాడీవేడీగా సాగనున్న సమావేశాలు




**న్యూఢిల్లీ, , (ప్రజావినికిడి)::** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. **మిగతా 2లో...**

## 'కుల కార్పొరేషన్ల'

# భర్తీకి గ్రీన్‌సిగల్

### ఒకట్రెండు రోజుల్లో జీవో

### మీనాక్షి నటరాజన్‌తో భేటీలో సీఎం నిర్ణయం

### పీఏసీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ పీసీసీ చీఫ్‌నకు విజ్ఞప్తి



**హైదరాబాద్ (ప్రజావినికిడి):**
అధికార పార్టీలోని ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కార్పొరేషన్ చైర్మెన్లు, పాలక మండళ్లకు సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్నాయి. కాకపోతే ప్రస్తుతానికి నాయిబ్రాహ్మణ, పద్మశాలి, రజక తదితర కులాలకు చెందిన కార్పొరేషన్లలోని పోస్టులనే భర్తీ చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో సీఎం బుధవారం **మిగతా 2లో...**



## బాలికలదే పైచేయి

### ఇంటర్ ఫలితాలు విడుదల

### కృష్ణా ఫస్ట్, అన్నమయ్య లాస్ట్

### మే 21 నుంచి సప్లిమెంటరీ

### ఫీజు గడువు ఏప్రిల్ 27 వరకు

**అమరావతి:,(ప్రజావినికిడి):**
ఇంటర్మీడియేట్ ఫలితాల్లో బాలికలు మరోసారి తమ సత్తా చాటారు. ఈ సారి కూడా బాలికలే హవానే కొనసాగింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా బుధవారం విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో 77శాతం, రెండవ సంవత్సరంలో 81శాతం ఉత్తీర్ణత నమోదయింది. 4,71,864 మంది తొలి ఏడాది పరీక్షలకు హాజరవ్వగా వీరిలో 3,61,526 మంది**మిగతా 2లో...**

## హార్ముజ్‌ను తెరుస్తున్నాం

- చైనా కోసండప్రపంచం కోసమే : ట్రంప్
- ఇరాన్ యుద్ధం ముగియబోతోంది
- రెండో విడత చర్చలకు దౌత్య యత్నాలు
- వాషింగ్టన్‌లో ఇజ్రాయిల్, లెబనాన్ రాయబారుల భేటీ



2లో.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

### యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం

### రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం



2లో.

## దక్షిణాదికి అన్యాయం చేస్తే పెను ఉద్యమం

### మహిళా రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు

### నియోజకవర్గాల పునర్విభజనతో ముడి పెట్టడానికి వ్యతిరేకం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో.

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు

### ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పోలిట్ బ్యూరోలో స్థానం

### పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు

**అమరావతి , ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్టపికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు.**మిగతా 2లో...**



## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

### ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 16 ఏప్రిల్ 2026

# రైతు భూముల పై మంత్రి పొన్నం కన్ను




**ప్రజావినికిడి, (ఖైరతాబాద్):** సిద్దిపేట పట్టణంలోని రంగధంపల్లి గ్రామ భూములపై మంత్రి పొన్నం ప్రభాకర్ కన్ను వేశారని యాదవ సంఘాల జేఏసీ నేతలు ఆరోపిస్తూ వెంటనే మంత్రివర్గం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ వివరాల ప్రకారం,1960లో రాగం మల్లయ్య సర్వే నంబర్లు 974, 975, 978, 979, 988, 1005, 1006లో కలిపి 42 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని ఆయన కుటుంబ సభ్యులు దాదాపు 60 సంవత్సరాలుగా సాగు చేస్తూ వస్తున్నారు. 1985లో ఈ భూమి రాగం ఎల్లయ్యకు బదిలీ కాగా,ఆయన మరణానంతరం కుమారులు రాగం రాజయ్య, రాగం రఘు,రాగం మోహన్ సమానంగా పంచుకుని వ్యవసాయం కొనసాగించారు. రైతు బంధు వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కూడా పొందుతూ, వరి,మొక్కజొన్న సాగు,పాడి పరిశ్రమ నిర్వహణ చేస్తున్నారు.అయితే ఈ భూమిపై కన్నేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,పాత కుటుంబ విభేదాలను ఉపయోగించుకుని కొందరితో తప్పుడు ఫిర్యాదులు చేయించారని జేఏసీ ఆరోపించింది. జిల్లా కలెక్టర్ చట్టబద్ధమైన పంచనామ లేకుండానే తన అధికార పరిధిని మించి కుటుంబ ఆస్తులపై పంపకాలు జరిపారని విమర్శించారు.50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసలు రైతులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.ఇంకా,కోర్టులో ఉన్న పార్టిషన్ సూట్‌ను వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తీసుకువచ్చి, అనంతరం అధికార ప్రభావంతో కలెక్టర్ ద్వారా భూమి పంపకం జరిపించి, ఆ భూమిని మంత్రి సోదరుని కుమారుడు పొన్నం అనూప్ కుమార్ పేరపై కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించారని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ డిమాండ్ చేసింది.మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వెంటనే బర్తరఫ్ చేయడంతో పాటు, సహకరించిన అధికారులను సస్పెండ్ చేయాలని స్పష్టం చేసింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు రాగం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఏదైనా అనర్థం జరిగితే మంత్రి మరియు ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాగం మోహన్ యాదవ్,రాగం సుజాత యాదవ్, రాగం రాధ యాదవ్ తదితరులు కూడా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.యాదవ జేఏసీ చైర్మన్ దాసరి అజయ్ యాదవ్, వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి భీనవేణి మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగుల మధు యాదవ్,లీగల్ సెల్ నాయకులు అడ్వకేట్ అరుణ్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం బీసీ విద్యార్థి సంఘాల నాయకులు కొమ్మునుబోయిన సైదులు యాదవ్, నూకల మధు యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన ఎంబిబిఎస్ విద్యార్థినికి బిఆర్ఎస్ పార్టీ ఆర్థికసాయం



**వాజేడు,ఏప్రిల్ 16,(ప్రజావినికిడి)**
వాజేడు మండలం కేంద్రానికి చెందిన తల్లడి శేషయ్య యశోద దపంతుల ప్రథమ కుమార్తె తల్లాడి నవ్యశ్రీపిక కరీంనగర్ చెల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్, ద్వితీయ సంవత్సరం చదివేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో చదువు మానేసేందు కు సిద్ధం కాగా అది తెలుసుకున్న వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గూడవర్తి నరసింహమూర్తి ములుగు జిల్లా అధ్యక్షులు కకులమర్రి లక్ష్మణ్ బాబు ఆ విద్యార్థినికి 1,50,000 ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర మాజీ జల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ చేతుల మీదుగా అందించారు. గిరిజన కుటుంబానికి చెందిన విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల మజీ కో ఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకలమర్రి ప్రదీప్ రావు పాయం జానకి రమణ ముదుంబ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సభలను విజయవంతం చేయండి

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**



మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కలెక్టర్‌జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మండల వార్డు సభలు సమర్దవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు, జిల్లాలో ప్రతి మండలంలో పాఠశాల/మండల కార్యలయం/బహిరంగ ప్రదేశం/ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని, మండల స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలన ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, మండల స్థాయి సభలలో తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత,రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని,వేసవి కాలం అయినందున త్రాగునీరు,నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.
ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది..






**సరూర్ నగర్, (ప్రజావినికిడి):** ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మారితే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ కార్యాలయం తీరు చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతుంది.

కార్యాలయ పనివేళల్లోనే సిబ్బంది టేబుళ్లపై నిద్రపోతున్న ఘటనలు వెలుగులోకి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఉదయం ఆలస్యంగా కార్యాలయానికి రావడం, సాయంత్రం సమయం పూర్తికాకముందే వెళ్లిపోవడం వంటి అంశాలు ఇక్కడ సాధారణంగా మారిపోయాయని స్థానికులు చెబుతున్నారు. బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ ఉన్నప్పటికీ,అది కేవలం పేరుకే పరిమితమైందని ఆరోపిస్తున్నారు.ఇక సరూర్ నగర్ పరిధిలో రోడ్ల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నా వాటిపై నియంత్రణ ఉండాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవుతుండగా, రహదారులు ఇరుకుగా మారి పాదచారులు నడవటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో తనిఖీలు జరపాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నిర్లక్ష్యం కారణంగా అక్రమ నిర్మాణదారులు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారని,కొంతమంది అధికారుల నుంచి అనధికార మద్దతు కూడా లభిస్తున్నదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి వెళ్లి గంటల తరబడి ఎదురు చూసినా సరైన సమాధానం దొరకడం లేదని, ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు తమ బాధ్యతలను విస్మరించడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.ఈ పరిస్థితుల్లో ప్రజలు ఇప్పుడు చట్టపరమైన మార్గాలను ఆశ్రయించే దిశగా ఆలోచిస్తున్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి తమ హక్కులను సాధించుకోవాలని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రజలు పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారుబయోమెట్రిక్ హాజరు వ్యవస్థ ఎందుకు అమలు కావడం లేదని, రోడ్ల ఆక్రమణలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని,అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలమవ్వడానికి కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు. అలాగే ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదని,పనివేళల్లో నిద్రపోతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.

# వాజేడులో హిందూ ధర్మ సమ్మేళన సభకు భారీ స్పందన

### కాషాయ కండువాలతో తరలివచ్చిన జనం.. -ఆర్ఎస్ఎస్ నేత కాచం రమేష్ ప్రసంగానికి విశేష ఆదరణ..






**వాజేడు, ఏప్రిల్ 16, (ప్రజావినికిడి):**
వాజేడు మండల హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళన సభ భారీ జనసందోహంతో విజయవంతంగా ముగిసింది.సాయంత్రం 6.30 నిముషాలకు గంటలకు ప్రారంభమైన సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి హిందూ బంధువులు కుటుంబ సమేతంగా, కాషాయ కండువాలు ధరించి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ప్రాంగణమంతా ఎరుపు,నీలం కుర్చీలతో నిండిపోయింది.
ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్,సౌండ్ సిస్టంతో సభా ప్రాంగణం కోలాహలంగా మారింది.శ్రీశ్రీశ్రీ విశ్వ బ్రహ్మ శ్రీ పూజ్య వీరధర్మజ స్వామీజీ ఆశీ:ప్రసంగం అందించగా, ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ ప్రాంత కార్యవాహ శ్రీ కాచం రమేష్ హిందూ ధర్మం, సంస్కృతి,ఐక్యత ఆవశ్యకతపై ప్రసంగించారు. హిందువుగా జీవించు.. హిందువునని గర్వించు..గడప లోపలే కులం.. గడప దాటితే హిందువులం“ అనే నినాదంతో సాగిన ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది.సభలో సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన వారందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.హిందూ సమాజంలో చైతన్యం నింపేందుకు,దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో ఈ సభను నిర్వహించినట్లు హిందూ ధర్మ సమ్మేళన సమితి, వాజేడు మండలం నిర్వాహకులు తెలిపారు.సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాలో భగ్గుమంటున్న భానుడు

### పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,(ప్రజావినికిడి):**భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది.నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

# వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

## పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి


## కుతుబ్‌షాహి టూంబ్స్ తదితర కట్టడాలను పరిశీలించిన జూపల్లి




**హైదరాబాద ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. తెలంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.



# ఎస్సీలపై సుప్రీంకోర్టు తీర్పు పునఃపరిశీలించాలి





**తల్లాడ/, ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
ఎస్సీలు క్రిస్టియన్లుగా మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పును పునఃపరిశీలించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. సుదర్శనం ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్తూ మార్గమధ్యంలో తల్లాడలో ఆగిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ మతాలు, కులాలు వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మత మార్పిడి జరిగిన దళితులు ఇప్పటికీ దళితవాడల్లోనే నివసిస్తూ అదే సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.ప్రజాస్వామ్యంలో దళితులు ఏ మతాన్ని స్వీకరించినా వారిని దళితులుగానే పరిగణించి, వారికి అందాల్సిన రాయితీలు యథావిధిగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు.
అదనంగా జిల్లాలు, మండల కేంద్రాల్లో కమ్యూనిటీ హాల్లు నిర్మించాలని, క్రిస్టియన్ సమాజానికి స్మశాన వాటికల కోసం భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీసీసీ జిల్లా బాధ్యులు నిరీక్షణ రావు, జి. బాబురావు, కే. ఇశ్రాయేలు, జి. యాకోబు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, విద్యుత్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

**కల్లూరు/, ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే ఆరోగ్యం, విద్యుత్ రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.
బుధవారం కల్లూరు మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా కల్లూరులో రూ.10.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. అలాగే నారాయణపురంలో రూ.2.75 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కీలక పాత్ర





పోషిస్తుందన్నారు. అదేవిధంగా కొత్తగా నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని ఆయన వివరించారు.
ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఎన్‌పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి, డీసీహెచ్‌ఎస్ డా. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలు వచ్చాయి

## మీ పిల్లలను గమనించండి - ధైర్యం చెప్పండి




**ఏప్రిల్ 15 హైదరాబాద్,(ప్రజావినికిడి):**
రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కావడంతో విద్యార్థుల్లో ఆనందం, నిరాశ మిశ్రమంగా కనిపిస్తోంది.
కొంతమంది విద్యార్థులు మంచి మార్కులతో ఆనందంలో మునిగితేలుతుండగా, మరికొందరు ఆశించిన ఫలితాలు రాక బాధపడుతున్నారు.
ఈ సందర్భంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.
ఫలితాలు ఆశించిన విధంగా రాకపోతే పిల్లలు తీవ్ర నిరాశకు గురయ్యే అవకాశం ఉంది.
ఈ సమయంలో వారిని మందలించడం కంటే అర్థం చేసుకోవడం చాలా అవసరం.
పిల్లల భావాలను గౌరవించడం తల్లిదండ్రుల మొదటి బాధ్యతగా ఉండాలి.
"మార్కులు మాత్రమే జీవితాన్ని నిర్ణయించవు" అనే విషయం వారికి తెలియజేయాలి.
విఫలం అనేది జీవితంలో ఒక దశ మాత్రమే అని చెప్పాలి.
మళ్లీ ప్రయత్నించే ధైర్యం కల్పించాలి.
పిల్లలు ఒంటరిగా ఉండాలని ప్రయత్నించడం, మాట్లాడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే గమనించాలి.
వారితో సమయం గడిపి, వారి మనసులోని భావాలను తెలుసుకోవాలి.
స్నేహపూర్వకంగా మాట్లాడితేనే వారు మనసు విప్పుతారు.
పక్కవారి పిల్లలతో పోల్చడం పిల్లల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.
ప్రతి విద్యార్థి ప్రత్యేకత వేరు అని గుర్తించాలి.
వారి బలాలను గుర్తించి ప్రోత్సహించాలి.
ఫలితాల తర్వాత తీసుకోవాల్సిన తదుపరి నిర్ణయాల్లో కూడా పిల్లల అభిప్రాయాన్ని గౌరవించాలి.
వారికి ఇష్టమైన కోర్సులు, కెరీర్ మార్గాలు సూచించాలి.
బలవంతంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది.
ఈ సమయంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలి.
పునఃపరీక్షలు, రీ వెరిఫికేషన్ వంటి అవకాశాల గురించి వివరించాలి.
విద్యార్థులకు కొత్త అవకాశాలపై అవగాహన కల్పించాలి.
సోషల్ మీడియా ప్రభావం కూడా విద్యార్థులపై పడుతున్నందున తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.
ఇతరుల విజయాలను చూసి తమను తాము తక్కువగా భావించే పరిస్థితి రావచ్చు.
అలాంటి సమయంలో వారికి ధైర్యం చెప్పాలి.
పిల్లలపై అధిక ఒత్తిడి పెంచకుండా, వారిని అర్థం చేసుకోవడం ముఖ్యం.
ప్రతి ఫలితం ఒక కొత్త ప్రారంభానికి అవకాశం అని చెప్పాలి.తప్పిదాల నుంచి నేర్చుకోవడం కూడా విజయంలో భాగమే అని వివరించాలి.
అవసరమైతే కౌన్సెలింగ్ సహాయం తీసుకోవడం మంచిది.
పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదు.
సమస్యలను చిన్నగా తీసుకోకుండా వెంటనే స్పందించాలి.
మొత్తానికి, ఇంటర్ ఫలితాల సమయంలో తల్లిదండ్రులు సహనం, ప్రేమతో పిల్లలకు తోడుగా నిలవాలి.
వారికి ధైర్యం చెప్పి ముందుకు నడిపించాలి.
తల్లిదండ్రుల మద్దతే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుంది.

# ఎండాకాలం జాగ్రత్త

## డిహైడ్రేషన్ నుంచి రక్షణకు ఇవి తాగండి

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
ఎండాకాలం ప్రారంభమయ్యే సరికి ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్నాయి.
ఈ పరిస్థితుల్లో డిహైడ్రేషన్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.
శరీరంలో నీటి లోపం వల్ల అలసట, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.
ప్రత్యేకంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలి.
రోజుకు కనీసం 3 నుండి 4 లీటర్ల నీరు తాగడం అవసరం.
బయటకు వెళ్లే ముందు తగినంత నీరు తీసుకోవాలి.
ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.
కొబ్బరి నీరు సహజంగా శరీరాన్ని చల్లబరుస్తుంది.
ఇది శరీరానికి అవసరమైన ఖనిజాలను అందిస్తుంది.
మజ్జిగ తాగడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది.
నిమ్మరసం కూడా డిహైడ్రేషన్ నివారణకు సహాయపడుతుంది.
పండ్ల రసాలు తాగడం ఆరోగ్యానికి మంచిది.
ప్రత్యేకంగా తరబూజ, ఖర్బూజ వంటి పండ్లు తినాలి.
ఇవిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.
కూల్‌డ్రింక్స్ కంటే సహజ పానీయాలు మంచివి.
చక్కెర ఎక్కువగా ఉన్న పానీయాలు తగ్గించాలి.
సూర్యరశ్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకూడదు.
మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్య జాగ్రత్తగా ఉండాలి.
లైట్ కలర్ దుస్తులు ధరించడం మంచిది.
తలపై టోపీ లేదా గుడ్డ వేసుకోవాలి.
చెమట ఎక్కువగా పడితే నీరు ఎక్కువగా తాగాలి.
డిహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
తల తిరగడం, వాంతులు రావడం వంటి లక్షణాలు ఉంటాయి.
పిల్లలకు తరచుగా నీరు ఇవ్వాలి.
వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ అవసరం.
శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి.
వేడిలో ఎక్కువగా పని చేయకూడదు.
పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.
పాలు మరియు పాల ఉత్పత్తులు కూడా ఉపయోగకరంగా ఉంటాయి.
తాజా ఆహారం తీసుకోవడం మంచిది.
వేడిలో బయట ఆహారం తగ్గించాలి.
స్వచ్ఛమైన నీటిని మాత్రమే తాగాలి.
శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంచాలి.
డిహైడ్రేషన్ వల్ల తీవ్రమైన సమస్యలు రావచ్చు.
అందుకే ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి.
పాఠశాలలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలి.
ప్రభుత్వం ఆరోగ్య సూచనలు పాటించాలని సూచిస్తోంది.
గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.
డాక్టర్లు ప్రజలకు సూచనలు ఇస్తున్నారు.
ప్రజలు ఈ సూచనలు పాటించాలి.
వేసవిలో ఆరోగ్యం కాపాడుకోవడం అత్యంత ముఖ్యము.
చిన్న జాగ్రత్తలు పెద్ద సమస్యలను నివారిస్తాయి.
ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.
డిహైడ్రేషన్ నివారణకు నీరు ప్రధాన ఆయుధం.
సహజ పానీయాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.
ఎండాకాలంలో ఆరోగ్యంగా ఉండండి.
జాగ్రత్తగా ఉండి వేసవిని సురక్షితంగా గడపండి.



# సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు...

## ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

**సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు -డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన**

**ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి -20 మందికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం**



**కదిరి ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది.వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగుఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# మత్స్యకారుల హక్కుల్ని చంద్రబాబు తాత కూడా తీసుకోలేరు: జగన్

## కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్



**అమరావతి: ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారునెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు.2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు.

# నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్

## : సీఎం చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు.రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు.
రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కూటమి సంపూర్ణ మద్దతు

**బిల్లుకు మద్దతుగా వైసీపీ సహా అన్ని పార్టీలను ఆహ్వానించాలని నిర్ణయం**

**ఈ నెల 17న అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేక కార్యక్రమం**

**జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కృతజ్ఞతా కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం**



**అమరావతి ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు నిర్ణయించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కూటమి నేతల సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు. ఈ బిల్లు విషయంలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావాలని, వైసీపీని సైతం ఆహ్వానించాలని నిర్ణయించారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లోక్‌సభలో మహిళా బిల్లుపై ఈ నెల 17న చర్చ జరగనుండగా, అదే రోజున అమరావతిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై, సభా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని మహిళా ప్రముఖులను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు.బిల్లు ప్రవేశపెట్టే రోజున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీకి, మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా, నియోజకవర్గ స్థాయిలో విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని కూడా సమావేశంలో చర్చించారు.

# పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి



**ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు.అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాల్లో అవినీతి


## సర్వీస్ కోసం వచ్చే వారి నుంచి వసూళ్లు -ఫిర్యాదులు రావడంతో ఎసిబి సోదాలు




**హైదరాబాద్, ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
తెలంగాణ వ్యాప్తంగా మీసేవ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఖైరతాబాద్, అంబర్ పేట్, అల్వాల్‌లో మీసేవ ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. పౌర సేవ పత్రాల జారీలో దళారుల ద్వారా మీసేవ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో బుధవారం ఏసీబీ రంగంలోకి దిగింది. సోదాల్లో భాగంగా మీసేవ సిబ్బంది ప్రజలను ఎక్కువగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మీ సేవల్లో దోపిడి ఎక్కువైపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చార్జీల పేరుతో మీసేవ సిబ్బంది చేస్తోన్న దోపిడీకి అడ్డుఅదుపు లేకుండా పోయిందని జనం ఆరోపిస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో కుల, ఆదాయ, నివాస, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం వెళ్తే దోచుకుంటున్నారు. టెక్నాలజీతో పౌర సేవలను మరింత సులభతరం చేస్తున్నామంటూ అన్ని సేవలను మీ సేవ కేంద్రాలకు అప్పగించి అధికారులు మాత్రం చేతులు దులుపుకుంటున్నారు. దీంతో నిర్వాహకులు అందినకాడికి దండుకుంటున్నారు. కుల, ఆదాయ, నివాస, కుటుంబసభ్యుల ధ్రువీకరణ, ఓబీసీ తదితర సర్టిఫికెట్ల కోసం రూ. 45 చెల్లిస్తే చాలు. కానీ, ఈ ఫీజు ఎక్కడా తీసుకోవడం లేదు. దాదాపు రూ.500 నుంచి రూ.1000 వరకు తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. కొందరు అప్లై చేసేప్పుడు కాకుండా తిరిగి సర్టిఫికెట్లు ప్రింట్ తీసుకునే టైంలో అదనంగా కలెక్ట్ చేస్తున్నారని దరఖాస్తుదారులు చెప్తున్నారు. క్యాస్ట్, లోకల్, ఇన్కమ్ సర్టిఫికెట్లు కావాలంటే సెల్ఫ్ డిక్లరేషన్ కోసం అఫిడవిట్ సమర్పించాలనే నిబంధనలు ఉన్నాయి. అయితే, ఇది హైదరాబాద్ జిల్లా మినహా మిగతా జిల్లాల్లో తప్పనిసరి అనే రూలేవు. హైదరాబాద్ జిల్లాలో కూడా ఇదివరకు క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకొని ఉంటే ఆ సర్టిఫికెట్ ఆధారంగా మళ్లీ అప్లై చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు. కానీ, మీ సేవలో మాత్రం అదేమీ కుదరదని, అఫిడవిట్ కచ్చితంగా కావాల్సిందేనని వందల్లో వసూళ్లు చేస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో తప్పనిసరిగా సర్వీసులకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ చాలా చోట్ల స్పష్టమైన సమాచారంతో చార్ట్ ఏర్పాటు చేయడంలేదు.
ఒకవేళ చార్ట్ పెట్టినా ఆ ధరలు కనిపించకుండా చిన్న అక్షరాలతో మొక్కుబడిగా ఏర్పాటు చేస్తున్నారు.మీసేవ నిర్వాహకులు అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని మీ సేవకు సంబంధించిన ఉన్నతాధికారులు చెప్తున్నారు. సెంటర్లలో ఖచ్చితంగా సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయాలని, అందులో చెప్పిన ధరలనే తీసుకోవాలంటున్నారు. ఎక్కడైనా ఎక్కువ డబ్బులు తీసుకున్నట్టు దృష్టికి వస్తే డయల్ 1100 లేదా 18004251110 నంబర్కు కాల్ చేసి సమాచారం ఇస్తే యాక్షన్ తీసుకుంటామంటున్నారు అధికారులు.

# ఎసిబికి చిక్కిన లంచగొండి ఇంజనీర్


## 50వేలు లంచం తీసుకుంటండగా పట్టివేత



**కరీంనగర్, ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
కరీంనగర్ జిల్లాలో అవినీతి మున్సిపల్ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కాడు. హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్.. ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికాడు.జిల్లాలోని హుజురాబాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ నుసం సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. పట్టణంలో నిర్మించిన స్టోర్మ్ డైనేజీకి సంబంధించిన ఫైనల్ బిల్లు కోసం మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేయాలని అధికారులను సంప్రదించాడు. అయితే ఏఈ సుధాకర్‌రెడ్డి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేయగా బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈపై కేసు నమోదు చేసి ,అరెస్టు చేశామని, అనంతరం కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. హుజూరాబాద్ కు చెందిన సంతోష్ కుమార్ అనే కాంట్రాక్టర్ నుంచి రూ 50వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు సుధాకర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. హుజరాబాద్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ నమోదు, ఫైనల్ బిల్ ప్రాసెస్ కోసం కాంట్రాక్టర్ సంతోష్ కుమార్ ను ఏఈ సుధాకర్ రెడ్డి రూ.50వేల లంచం డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆఫీసులో బాధితుడినుంచి లంచం తీసుకుంటుండగా అరెస్ట్ చేశారు. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచ నున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి

**ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్దత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్గ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే





బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఒక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పుడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది.

# దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ సెగలు

## నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం -తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు

**చెన్నై, ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ పక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్ధవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన



నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

# అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

## వారు ఈదేశ ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారు

## తన అత్తామామలు కూడా ఆకోవలోని వారే

## ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక వ్యాఖ్యలు

**న్యూయార్క్, ఏప్రిల్ 15 (గుడివాడ మెయిల్): ఏప్రిల్ 15(ప్రజావినికిడి):** ఆర్థికవ్యవస్థలో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ స్పష్టంచేశారు. హెచ్-1బీ వ్యవస్థలో మోసాలు జరుగుతున్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. నేను భారత్ నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నాకు నా అత్తమామలంటే చాలా ఇష్టం. వారు గొప్ప వ్యక్తులు. యూఎస్‌కు వారు ఎంతో సేవ చేశారు. భారత్ నుంచి వచ్చి ఇక్కడ చదువుకొని, ఈ దేశ పౌరుడిగా మారిన మా మామగారు.. అమెరికా ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని వ్యాఖ్యానించారు. భారత మూలాలున్న తన




అత్తింటి కుటుంబంపై జేడీవాన్స్ ప్రశంసలు కురిపించారు. అమెరికాను సుసంపన్నం చేయడంలో, ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో వారు ఒక నిదర్శనంగా నిలిచారన్నారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్-1బీ వీసాలపై అమెరికాలో నివసిస్తున్నవారు గ్రీన్‌కార్డ్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తోందంటూ భారత సంతతి వ్యక్తి ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఇరాన్‌తో చర్చల అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రి పోయేది కాదని అన్నారు. ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కుదరాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లోనే ఈ సంప్రదింపులు జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఆలోపే చర్చల ద్వారా శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుపక్షాలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

# టీసీఎస్‌లో మత మార్పిడి కలకలం..

## వెలుగులోకి విస్తుపోయే నిజాలు!

**ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ బ్రాంచ్‌లో మత మార్పిడి, లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. కొత్తగా చేరిన ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఓ ముఠా ఈ కార్యకలాపాలు సాగిస్తోందన్న ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి హెచ్‌ఆర్ మేనేజర్‌తో సహా




ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఒక పక్కా ప్రణాళికతో ఈ కుట్రను నడిపినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.పోలీసుల దర్యాప్తు ప్రకారం... నిందితులు శిక్షణా బృందంలో సభ్యులుగా ఉంటూ కొత్తగా చేరిన ఉద్యోగుల వివరాలు సేకరించేవారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని లక్ష్యంగా చేసుకునేవారు. శిక్షణా సమయంలో హిందూ దేవుళ్లు, దేవతలపై కించపరిచేలా వ్యాఖ్యలు చేసి, వారిని మానసికంగా కలవరపరిచేవారు. ఆ తర్వాత, నిందితుల్లో ఒకరైన హెచ్‌ఆర్ మేనేజర్ నిదా ఖాన్ బాధిత ఉద్యోగులను సంప్రదించి, సానుభూతి నటిస్తూ వారి నమ్మకాన్ని చూరగొనేవారు. క్రమంగా వారి జీవనశైలి, ఆహార్యం మార్చుకునేలా ప్రేరేపించేవారని తేలింది. వీరి ప్రభావంతో ఓ మహిళా ఉద్యోగి తన కుటుంబంతో గొడవపడి, ఇంట్లో ఉన్న దేవుడి ఫొటోలను తొలగించినట్లు అధికారులు గుర్తించారు.

**అండర్‌కవర్ ఆపరేషన్‌తో టీసీఎస్ రాకెట్ గుట్టురట్టు**

ఈ కుట్రను ఛేదించేందుకు పోలీసులు ఒక అండర్‌కవర్ ఆపరేషన్ నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లు హౌస్‌కీపింగ్ సిబ్బందిగా మారువేషంలో ఆఫీసు ప్రాంగణంలోకి ప్రవేశించి, నిందితుల కార్యకలాపాలపై నిఘా పెట్టారు. ఈ ఆపరేషన్ ద్వారా ఆరోపణలను నిర్ధారించుకున్న తర్వాతే అరెస్టులు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. నిందితులు 'టార్గెట్‌ల' గురించి చర్చించుకునేందుకు, మతపరమైన తీవ్రవాద అంశాలపై మాట్లాడుకునేందుకు ఒక వాట్సాప్ గ్రూప్‌ను కూడా నడిపినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఈ కేసులో అసిఫ్ అన్సారీ, షఫీ షేక్, షారుఖ్ ఖురేషీ, రజా మెమన్, తౌసిఫ్ అత్తర్‌లతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తెరపైకి వస్తున్న లైంగిక వేధింపుల ఆరోపణలపైనా విచారణ జరుపుతోంది.

# పరిహారం కోసం వినూత్న నిరసన..

## కలెక్టరేట్‌లో కారం చల్లిన బాధితురాలు

**నందిగామ ఏప్రిల్ 15(ప్రజావినికిడి):**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో ఓ వృద్ధురాలు అధికారులపై కారం చల్లిన ఘటన కలకలం సృష్టించింది. తన భూ సమస్య ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకపోవడంతో విసిగిపోయిన ఆమె ఈ చర్యకు పాల్పడింది. ఈ ఘటనతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు.



నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన మల్లంపూడి లక్ష్మీ తులసి అనే వృద్ధురాలు గ్రీవెన్స్‌లో ఈ ఘటనకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. నందిగామ ఎంఆర్‌ఓ సురేష్ బాబు నేతృత్వంలోని రెవెన్యూ, సర్వే అధికారులు హుటాహుటిన అనాసాగరం గ్రామానికి చేరుకుని ఆమె భూమిని పరిశీలించారు. స్థలాన్ని కొలిచి, వివరాలు సేకరించి, సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.జాతీయ రహదారి పక్కన తనకు 8.5 సెంట్ల స్థలం ఉండేదని, 2003, 2017లలో జరిగిన రహదారి విస్తరణ పనుల్లో కొంత భూమిని కోల్పోయానని లక్ష్మీ తులసి తెలిపారు. ప్రస్తుతం తన వద్ద 4 సెంట్లు మాత్రమే మిగిలిందని ఆమె వాపోయారు. భూసేకరణ కింద తనకు 2023లో కేవలం రూ.6.5 లక్షలు మాత్రమే ఇచ్చారని, తన పక్కనే ఉన్నవారికి అదే తరహా భూమికి రూ.24 లక్షల పరిహారం చెల్లించారని ఆమె ఆరోపిస్తున్నారు. తనకు పూర్తి పరిహారం ఇవ్వాలని, లేదా మిగిలిన భూమి హద్దులు స్పష్టంగా చూపించాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.

గత మూడేళ్లుగా స్థానిక అధికారుల నుంచి కలెక్టరేట్ వరకు ఎన్నోసార్లు తిరిగినా తన సమస్యను ఎవరూ పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విసుగు చెంది ప్రజా పరిష్కార వేదికలో అధికారిపై కారం చల్లినట్లు ఆమె పేర్కొన్నారు.

# రుతురాజ్ ఉరుకులాట తగ్గించాలి

● రవీచంద్రన్ అశ్విన్ కీలక సలహా




ఐపీఎల్ 2026 సీజన్‌లో పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రవీచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. బ్యాటింగ్‌లో దూకుడు తగ్గించి, క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకోవాలన్నాడు. బంతిని గాల్లోకి లేపకుండా.. సంజూ శాంసన్, ఆయుష్ మాత్రే తరహాలో గ్రౌండెడ్ షాట్స్ ఆడాలని సూచించాడు. మరోవైపు వరుస పరాజయాలతో సతమతమవుతున్న కేకేఆర్ పుంజుకోవాలంటే ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు కావాలని అభిప్రాయపడ్డాడు. మంగళవారం చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 32 పరుగుల భారీ తేడాతో కేకేఆర్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ గురించి జియో హాట్‌స్టార్‌లో మాట్లాడిన అశ్విన్.. సీఎస్‌కే వరుస విజయాలు సాధిస్తున్నా.. రుతురాజ్ గైక్వాడ్ బ్యాటర్‌గా సత్తా చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.'వరుసగా రెండు విజయాలు కెప్టెన్‌గా రుతురాజ్‌కు పెద్ద ఊరటనిస్తుంది. కానీ అతను బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. అతను తిరిగి ఫామ్ అందుకోవాలంటే బ్యాటింగ్‌లో సాంకేతిక లోపాలను సరిచేసుకోవాలి. టీ20 అంటేనే దూకుడుగా ఆడటం అయినప్పటికీ.. రుతురాజ్ బౌలర్ లైన్ దాటి మరీ ముందుకు వచ్చి త్వరగా వికెట్ పారేసుకుంటున్నాడు. ఆయుష్ మాత్రే, సంజూ శాంసన్ తరహాలో గ్రౌండెడ్ షాట్స్ ఆడాలి. ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త నిదానంగా వ్యవహరించి, బంతిని సరిగ్గా టైమింగ్ చేస్తూ ఎక్కువ సేపు క్రీజులో ఉంటే రుతురాజ్ తన ఫామ్‌ను తిరిగి పొందుతాడు. రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో నేనున్నా ఆందోళన చెందను. కెప్టెన్‌గా సాధించిన విజయాలు అతనిపై ఒత్తిడిని తగ్గిస్తాయి.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మరోవైపు వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ పుంజుకోవాలంటే ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు రావాలని అశ్విన్ తెలిపాడు.

# సన్ రైజర్స్ జట్టులోకి దిల్షాన్ మధుశంక

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత విజయంతో దూసుకుపోతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాజస్థాన్ రాయల్స్‌పై స్టన్నింగ్ విజయం సాధించిన మరుసటి రోజే ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే అతను ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతని స్థానాన్ని భర్తీ చేయడానికి శ్రీలంకకు చెందిన ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంకను ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ మేరకు ఐపీఎల్ మేనేజ్మెంట్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీలంక తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న మధుశంకకు స్వింగ్ బౌలింగ్‌లో మంచి పట్టు ఉంది. ఇప్పటివరకు అతను శ్రీలంక తరఫున ఒక టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడి మొత్తం 70 వికెట్లు పడగొట్టాడు. గతంలో ముంబై ఇండియన్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నప్పటికీ, గాయం వల్ల ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించలేదు. ఇప్పుడు రూ. 75 లక్షల ఒప్పందంతో సన్ రైజర్స్ గూటికి చేరుతున్నాడు. పవర్





ప్లే ఓవర్లలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం ఇతని ప్రత్యేకత. ఇతని రాకతో ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం కానుంది. ప్రస్తుతం సన్ రైజర్స్ బౌలింగ్ యూనిట్ చాలా పటిష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే యువ సంచలనాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ తమ అరంగేట్రం మ్యాచ్‌లోనే చెరో నాలుగు వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచారు. వీరికి తోడుగా హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్ వంటి అనుభవజ్ఞులు కూడా ఉన్నారు. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఏప్రిల్ 17న టీమ్‌తో చేరే అవకాశం ఉంది. అప్పటివరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో జట్టు ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో హైదరాబాద్ అదిరిపోయే పర్ఫార్మెన్స్ ఇచ్చింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో ప్రఫుల్, సాకిబ్ తమ అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్‌ను 159 పరుగులకే కట్టడి చేశారు. ఈ 57 పరుగుల భారీ విజయంతో టీమ్ ఫుల్ జోష్‌లో ఉంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో శనివారం తమ హోమ్ గ్రౌండ్ అయిన రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మధుశంక అరంగేట్రం చేస్తాడేమో చూడాలి. ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న ఈ పోరు కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు

**గ్రీన్‌ను కొనుగోలు చేసి కేకేఆర్ తప్పు చేసింది**

**భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్**

2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో అడుగు పెట్టిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు. ఇప్పటిదాకా అతడి నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. అటు బ్యాటుతోపాటు బంతితోనూ ఫెయిల్ అవుతున్నాడు. దీనిపై భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ స్పందించాడు. గ్రీన్‌ను కొనుగోలు చేసే విషయంలో కేకేఆర్ ఫ్రాంచైజీ తప్పు చేసిందని అభిప్రాయపడ్డాడు. చేసిన తప్పును ఒప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని కేకేఆర్‌ను ఉద్దేశిస్తూ అన్నాడు. తాజాగా చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో కేకేఆర్ ఓడిపోయిన అనంతరం క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్‌లో సీఎస్కే నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమై 32 రన్స్ తేడాతో ఓడింది. ఈ మ్యాచ్‌లో గ్రీన్ డకౌట్ అయ్యాడు. ఇప్పటిదాకా ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన గ్రీన్ చేసింది కేవలం 56 పరుగులే కావడం గమనార్హం. బౌలింగ్‌లోనూ ప్రభావం చూపించలేదు. ఒకే వికెట్ తీశాడు. దీంతో కామెరూన్ గ్రీన్‌ని అంత డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా, గతేడాది జరిగిన మినీవేలంలో గ్రీన్‌ను కేకేఆర్ రూ.25.20 కోట్లకు



కొనుగోలు చేసింది."కేకేఆర్ వద్ద చాలా డబ్బు ఉండడంతో కామెరూన్ గ్రీన్‌లాంటి ఆటగాడిపై రూ. 25-27 కోట్లు వెచ్చించింది. కానీ అతడు జట్టుకు భారంగా మారాడు. అతడి మ్యాచ్‌లో ఆడిస్తే, పరుగులు చేయడం లేదు. ఒకవేళ అతన్ని జట్టులోకి తీసుకోకపోతే, అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే ఎందుకు పరిమితం చేశారని ఫ్యాన్స్ ప్రశ్నిస్తారు. అందుకే గ్రీన్ విషయంలో కేకేఆర్ తప్పు చేసింది. గ్రీన్‌ను ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కొనుగోలు చేశామని ఒప్పుకోవాలి. అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు. ఇప్పటికైనా అతన్ని జట్టు నుంచి తొలగించి, వేరొకరికి అవకాశం కల్పించండి. అతని బ్యాటింగ్, బౌలింగ్ రెండింటి వల్ల టీమ్‌కు ఎలాంటి ఉపయోగం లేదు" అని సెహ్వాగ్ అన్నాడు. గ్రీన్ స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఎంపిక చేయాలని సెహ్వాగ్ అన్నాడు. "గ్రీన్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టి, అతని స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఆడించాలని నేను కోరుతున్నా. ఇటీవల, అతను న్యూజిలాండ్ తరఫున ఎలా ఆడాడో అందరం చూశాం. ఆ జట్టు ఓపెనర్లు (ఫిన్ అలెన్, సీఫెర్ట్) దూకుడుగా ఆడారు. అందుకే వారిద్దరితోనే (అలెన్, సీఫెర్ట్) ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయించండి. ఆ తర్వాత అజింక్య రహానెను మూడో స్థానంలో, పావెల్‌ను నాలుగో ప్లేస్‌లో ఆడించండి. రాఘువంశీని మ్యాచ్‌లో చివరి స్థానంలో పంపించండి. ఒకవేళ రహానె ఔటైతే, రాఘువంశీని క్రీజులోకి దింపండి. ఇంకెవరైనా ఔటయితే, అప్పుడు పావెల్ లేదా రింకు ఆడించండి" అంటూ కేకేఆర్‌కు సెహ్వాగ్ సూచనలు చేశారు. అయితే ఈ సీజన్‌లో కేకేఆర్ ఓటమి అంచుల్లో ఉండగా రన్‌రేట్ కోసం నెమ్మదిగా ఆడుతోంది. ఈ స్ట్రాటజీపైనా సెహ్వాగ్ మాట్లాడాడు.

# పూరన్ పై ఇర్ఫాన్ కీలక వ్యాఖ్యలు



2026 ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన అతడు ప్రస్తుత సీజన్‌లో ఎలాంటి ప్రభావం చూపించలేకపోతున్నాడు. అతడి వరుస వైఫల్యాల కారణంగా అభిమానులు అసహనంతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లఖ్‌నవూ, బలమైన ఆర్సీబీని బుధవారం ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో పూరన్‌పై భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇకనైనా అతడు కమ్‌బ్యాక్ ఇవ్వకపోతే జట్టులో అతడి స్థానం ప్రశ్నార్థకం అవుతుందని అన్నాడు. ఈ మేరకు లఖ్‌నవూ - ఆర్సీబీ మ్యాచ్‌కు ముందు తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అందులో అన్నింట్లోనూ పూరన్ బరిలోకి దిగాడు. కానీ భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 41 పరుగుల చేశాడు. ఇందులో స్ట్రైక్ రేట్ 85.41గానే ఉండడం గమనార్హం. దీంతో పూరన్ వైఫల్యాలపై ఇర్ఫాన్ మాట్లాడాడు. అతడు అరోగ్యం లేదా మైండ్‌సెట్ ఇబ్బందులతో బాధపడుతున్నాడేమో అని అన్నాడు.

# అజింక్యా రహానేకు భారీ జరిమానా..




ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఏదీ కలిసి రావడం లేదు. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో కేకేఆర్ గెలుపు బోణీ కొట్టలేదు. మంగళవారం చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 32 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ సీజన్‌లో కేకేఆర్‌కు ఇది నాలుగో ఓటమి కాగా.. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. అయితే తాజాగా కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానేకు ఐపీఎల్ నిర్వాహకులు షాకిచ్చారు. రూ. 12 లక్షలు జరిమానాగా విధించారు. సీఎస్‌కేతో మ్యాచ్‌లో కేకేఆర్ జట్టు స్లో ఓవర్ రేటు నమోదు చేయడమే అందుకు కారణం. ఈ సీజన్‌లో కేకేఆర్ స్లో ఓవర్ రేటును నమోదు చేయడం ఇదే తొలిసారి కావడంతో కెప్టెన్ రహానే ఒక్కడికే జరిమానా విధించారు. రెండో సారి ఇదే తప్పిదానికి పాల్పడితే అప్పుడు కెప్టెన్‌కు రూ. 24 లక్షల జరిమానాతో పాటు ఇంపాక్ట్ ప్లేయర్ సహా తుది జట్టులోని ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజుల్లో 25 శాతం లేదంటే 6 లక్షలు.. రెండింటిలో ఏదీ తక్కువ అయితే అది జరిమానాగా విధిస్తారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని కనీస ఓవర్-రేట్ ఉల్లంఘనలకు సంబంధించిన ఆర్టికల్ 2.22 ప్రకారం ఈ సీజన్‌లో కేకేఆర్ టీమ్ చేసిన మొదటి ఉల్లంఘన ఇది కావడంతో.. రహానెకు 12 లక్షల రూపాయల జరిమానా విధించారని ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సంజూ శాంసన్ (48), డెవాల్డ్ బ్రెవిస్ (41), ఆయుష్ మాత్రే (38) రాణించడంతో 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. కేకేఆర్ బౌలర్లలో కార్తిక్ త్యాగి 2, వైభవ్ అరోరా, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్‌లు తలా ఓ వికెట్ తీశారు. అనంతరం 193 పరుగుల లక్ష్య ఛేదనలో కేకేఆర్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమైంది. కేకేఆర్ బ్యాటర్లలో రమణ్‌దీప్ సింగ్ (35), రోవ్‌మన్ పావెల్ (31) రాణించారు. సీఎస్‌కే బౌలర్లలో నూర్ అహ్మద్ 3, అన్షుల్ కంబోజ్ 2 వికెట్లు, ఖలీల్ అహ్మద్, అకీల్ హోసేన్ లు చెరో వికెట్ పడగొట్టారు.

# రింకూ సింగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు






కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్‌పై భారత మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. రింకూ సింగ్ హిట్టర్ కాదని, గుడ్డిగా ఆడే గాలిగాడని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో కేకేఆర్ వరుస పరాజయాలతో సమతమతమవుతుంది. మంగళవారం చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో పాయింట్ల ఖాతా తెరిచింది. ఈ ఐదు మ్యాచ్‌ల్లో రింకూ సింగ్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. ఈ క్రమంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రింకూ సింగ్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశాడు. గతంలో ఎప్పుడో చివరి ఓవర్లో ఐదు సిక్సర్లు కొట్టాడని హిట్టర్‌గా పిలవడం సరికాదని అభిప్రాయపడ్డాడు.'రింకూ సింగ్ ఏం విధ్వంసకర ఆటగాడు కాదు. ఎప్పుడో పాత రోజుల్లో చివరి ఓవర్లో ఐదు సిక్సర్లు కొట్టాడు. దాంతో జనం ఇప్పటికీ అతన్ని ఆకాశానికెత్తుతున్నారు. అతను కేవలం సింగిల్స్, డబుల్స్ తీయడానికి మాత్రమే పనికొస్తాడు. అదీ లక్ష్యం 170 లోపు ఉన్నప్పుడు మాత్రమే. అతన్ని ఐదో స్థానంలో ఆడించడం సరికాదు. రింకూ సింగ్ ఏ మాత్రం హిట్టర్ కాదు. అతను గుడ్డిగా బ్యాట్ ఊపేస్తున్నాడు. తనకి బౌలింగ్ చేసేవాళ్లంతా 'హల్వా' బౌలర్లు అని అనుకుంటున్నాడా కేవలం టీ20 ప్రపంచకప్‌లో ఆడినంత మాత్రాన, ఇలా ఇష్టం వచ్చినట్లు బ్యాట్ ఊపేయకూడదు. వచ్చే మ్యాచ్‌లో అతని స్థానంలో కచ్చితంగా టిమ్ సీఫెర్ట్ బరిలోకి దిగుతాడు.'అని శ్రీకాంత్ విమర్శించాడు. కేకేఆర్ బ్యాటింగ్ విభాగంపై కూడా శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'యంగ్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ గెలవాలనే ఉద్దేశంతో ఆడటం లేదు. ముఖ్యంగా ఓపెనర్ ఫిన్ అలెన్ నిర్లక్ష్యంగా షాట్లు ఆడుతూ వికెట్ పారేసుకున్నాడు. ఒకే విధమైన బంతికి ప్రతి మ్యాచ్‌లోనూ ఔటవుతున్నాడు. అతని బ్యాటింగ్‌లో మార్పు రాకపోతే.. అలెన్ స్థానంలో సీఫర్ట్‌కు అవకాశం ఇవ్వాలి. కామెరూన్ గ్రీన్ కోసం వెచ్చించిన రూ.25 కోట్లు బూడిదలో పోసిన పన్నీరయ్యింది. అతను అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోనూ విఫలమవుతున్నాడు. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ అయిన కేకేఆర్ ఇంకా గెలుపు ఖాతా తెరవకపోవడం విడ్డూరం.' అని క్రిష్ శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ‘పెద్ది‘ జూన్‌కు వాయిదా..

## కారణమేంటో చెప్పిన మేకర్స్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘పెద్ది‘ విడుదల మరోసారి వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఏప్రిల్ 30న విడుదల కావాల్సిన ఈ సినిమాను జూన్ నెలలో రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ బుధవారం అధికారికంగా ప్రకటించింది.

సినిమాకు సంబంధించిన టాకీ పార్ట్ మొత్తం పూర్తయిందని, కేవలం ఒక పాట చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని చిత్రబృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే సినిమా ఎడిట్ ప్రింట్ చూసుకున్నామని, అవుట్‌పుట్ పట్ల చాలా సంతోషంగా ఉన్నామని పేర్కొంది. “ప్రేక్షకులకు అత్యుత్తమ థియేటర్ అనుభవాన్ని అందించాలనేదే మా లక్ష్యం. అద్భుతమైన కంటెంట్‌ను అంతే గొప్పగా ముస్తాబు చేసేందుకు, పోస్ట్ ప్రొడక్షన్, టెక్నికల్ టీమ్స్‌కు మరికొంత సమయం ఇవ్వాలనుకుంటున్నాం. వారి నైపుణ్యంతో సినిమాను పరిపూర్ణంగా తీర్చిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం“ అని నిర్మాతలు వివరించారు.

సినిమా పాటలు, గ్లింప్స్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనకు ధన్యవాదాలు తెలిపిన చిత్రబృందం, అభిమానుల సహకారానికి కృతజ్ఞతలు చెప్పింది. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జూన్‌లో కచ్చితమైన విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ స్పష్టం చేశారు.

# ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

## భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

రాజమౌళి సృష్టించిన ’బాహుబలి’ మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన ’బాహుబలి’ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం ’బాహుబలి: ద ఎటర్నల్ వార్’ . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని ’వర్క్ ఇన్ ప్రోగ్రెస్’ విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి



దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను ’యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్’గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో ’ఆర్కా మీడియా వర్క్స్’ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# మైమరపిస్తున్న భాగ్యశ్రీ..





సినిమా ఇండస్ట్రీలో ఒక్కోసారి అదృష్టం చిత్ర విచిత్రంగా ఉంటుంది. కొందరికి వరుస హిట్లు వచ్చినా గుర్తింపు ఉండదు, కానీ మరికొందరికి ఒక్క సక్సెస్ లేకపోయినా విపరీతమైన క్రేజ్ వస్తుంది. సరిగ్గా ఇదే బాటలో సాగుతోంది యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అతి తక్కువ కాలంలోనే తన అందం, అభినయంతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ మరాఠీ భామ, ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. అసలు ఈమె ఫేట్ మార్చబోయే ఆ కొత్త ప్లాన్ ఏంటి? ఆ విశేషాలు చూద్దాం.. మిస్టర్ బచ్చన్‌తో ఎంట్రీ.. హిట్టు లేకున్నా క్రేజ్: భాగ్యశ్రీ బోర్సే ‘మిస్టర్ బచ్చన్’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, భాగ్యశ్రీకి మాత్రం మంచి మార్కులే పడ్డాయి. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఆ తర్వాత ‘కింగ్డమ్’, ‘కాంత’, ‘ఆంధ్ర కింగ్’ వంటి చిత్రాల్లో నటించినా, ఇప్పటివరకు ఈ బ్యూటీ ఖాతాలో ఒక్క గట్టి బ్లాక్‌బస్టర్ కూడా పడలేదు. అయినప్పటికీ, స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలు మాత్రం ఈమెను వెతుక్కుంటూ వస్తుండటం విశేషం. పక్కింటి అమ్మాయి నుంచి గ్లామర్ డాల్‌గా: ఇప్పటివరకు భాగ్యశ్రీ బోర్సే ఎక్కువగా పక్కింటి అమ్మాయి తరహా పాత్రల్లోనే కనిపించింది. అయితే, కేవలం అవే పాత్రలు చేయడం వల్ల తన కెరీర్ ఆశించిన స్థాయిలో ఊపందుకోవడం లేదని ఈ బ్యూటీ గ్రహించినట్లు సమాచారం. ఇక అందుకే ఇప్పుడు తన రూట్ మార్చాలని నిర్ణయించుకుంది. ఇకపై కేవలం నటనకే పరిమితం కాకుండా, గ్లామర్ విషయంలో కూడా డోస్ పెంచాలని ఫిక్స్ అయిందట. తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసేందుకు ఈ మరాఠీ సుందరి సిద్ధమవుతోంది.

# ‘టాక్సిక్‘ వాయిదాపై క్లారిటీ..

## పుకార్లకు చెక్ పెట్టిన చిత్రం యూనిట్

రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్‘ విడుదల మళ్ళీ వాయిదా పడిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చిత్రం బృందం తీవ్రంగా ఖండించింది. ముందుగా ప్రకటించినట్టుగానే జూన్ 4, 2026న సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అభిమానులు ఆందోళన చెందవద్దని కోరింది.



గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్రం యూనిట్ తెలిపింది. ఈ వదంతులకు చెక్ పెడుతూ, హీరో యశ్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. లాస్ వెగాస్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ‘సినిమాకాన్‘ ఈవెంట్‌లో ఆయన పాల్గొని, ‘టాక్సిక్‘ అంతర్జాతీయ ప్రమోషన్లను ప్రారంభించారు.

ఈ పర్యటనలో యశ్ ‘టాక్సిక్‘తో పాటు తాను నటిస్తున్న మరో భారీ చిత్రం ‘రామాయణ‘ ప్రమోషన్ల బాధ్యతలను కూడా చూసుకుంటున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ‘రామాయణ‘లో యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఒకవైపు ‘టాక్సిక్‘ విడుదల పనులు, మరోవైపు ‘రామాయణ‘ ప్రమోషన్లతో యశ్ బిజీగా గడుపుతుండటంతో, వాయిదా వార్తలకు బలం లేదని స్పష్టమవుతోంది.

# టాలీవుడ్‌లో సమ్మె సైరన్

## : మే 1 నుంచి థియేటర్ల బంద్‌కు సిద్ధం



తెలుగు సినీ పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల (థియేటర్ యజమానులు) మధ్య నెలకొన్న వివాదం తీవ్రరూపం దాల్చుతోంది. ఆదాయంలో వాటా (రెవెన్యూ షేరింగ్) విషయంలో ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో మే 1వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఎగ్జిబిటర్ల సంఘం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో సమ్మర్ సీజన్‌లో విడుదల కావాల్సిన పలు క్రేజీ సినిమాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.ప్రస్తుతం ఉన్న రెంటల్ పద్ధతి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని థియేటర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన నిర్వహణ ఖర్చులు, ఓటీటీల ప్రభావంతో ప్రేక్షకుల సంఖ్య తగ్గడంతో థియేటర్లు నడపడం కష్టంగా మారిందని వారు చెబుతున్నారు. అందుకే, మల్టీప్లెక్స్‌ల తరహాలో వసూళ్లలో మొదటి వారం 60 శాతం రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం వాటా ఇచ్చేలా కొత్త రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే, ఈ ప్రతిపాదనను యాక్టివ్ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ (టాఫ్రీ+) వ్యతిరేకిస్తోంది. ఇప్పటికే నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగాయని, ఈ సమయంలో రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేస్తే నిర్మాతలు మరింతగా నష్టపోతారని వారు వాదిస్తున్నారు. ఏప్రిల్ 30లోగా ఈ సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె ఖాయమని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు.

ఒకవేళ సమ్మె జరిగితే మే నెలలో విడుదల కావాల్సిన నిఖిల్ ‘స్వయంభూ’, సమంత ‘మా ఇంటి బంగారం’, ‘కొరియన్ కనకరాజు’, ‘సూర్య కరుప్పు’ వంటి చిత్రాలపై తీవ్ర ప్రభావం పడనుంది. ఈ వివాదానికి త్వరగా ముగింపు పలకాలని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# అవకాశం వస్తే చిరంజీవి సినిమాలో విలన్‌గా చేస్తా

## ‘ఎఫ్.సి.ఏ‘ మీట్ ది ప్రెస్ లో హీరో రాజశేఖర్

ఒకప్పుడు యాంగ్రీ హీరోగా వెండితెరను ఏలిన డా. రాజశేఖర్ తో హైదరాబాద్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ‘మీట్ ది ప్రెస్‘ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల విడుదలైన ‘బైకర్‘ చిత్రంలో ఆయన ప్రదర్శించిన నటనకు గుర్తింపుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ప్రభు, అధ్యక్షుడు జె.వి. బత్తుల ప్రసాద్‌రావు, కార్యదర్శి సురేష్ కొండేటి, కోశాధికారి భరద్వాజ తదితరులు రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందించి, సన్మాన పత్రంతో గౌరవించారు. ఈ కార్యక్రమానికి రాజశేఖర్‌తో పాటు ఆయన అర్ధాంగి జీవిత కూడా హాజరయ్యారు.సన్మానం స్వీకరించిన అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. ‘బైకర్‘ చిత్రంలోని తన పాత్రకు మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. “విజయం చూసి చాలా రోజులైంది. ఈ విజయం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇతర అవార్డులతో పోలిస్తే క్రిటిక్స్ అసోసియేషన్ ఇచ్చే గౌరవం నాకు చాలా పెద్దది“ అని ఆయన భావోద్వేగంగా చెప్పారు. ‘అంకుశం‘ సినిమాకు ముందు, ఇప్పుడు ‘బైకర్‘కు ముందు యాక్సిడెంట్ జరగడం, ఆ తర్వాత సినిమాలు



హిట్టవ్వడం యాదృచ్ఛికమని, తదుపరి చిత్రం కూడా విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు.

జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ.. మీడియా తమ కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. అయితే, ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వచ్చే వార్తల వల్ల జర్నలిజంపై కొంత గందరగోళం ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. రాజశేఖర్‌కు ఎన్నో అవకాశాలు వస్తున్నప్పటికీ, తనకు నచ్చిన, స్ఫూర్తినిచ్చే పాత్రల కోసమే ఎదురుచూస్తున్నారని ఆమె స్పష్టం చేశారు.

సీనియర్ జర్నలిస్టులు ప్రభు, మోహన్ గోటేటి, బాలరెడ్డి, గిరిధర్, ట్రేడ్ గైడ్ వెంకటేశ్వరరావు, జనార్దన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ రాజశేఖర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ‘అంకుశం‘, ‘అల్లరి ప్రియుడు‘ వంటి చిత్రాలతో స్టార్‌డమ్ సాధించినా ఆయనలో ఏమాత్రం గర్వం ఉండదని, అందరితో ఎంతో ఆప్యాయంగా కలిసిపోతారని కొనియాడారు. ఆయనది కల్లాకపటం లేని మనసని, ఆయన కెరీర్‌లో జీవిత పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు.ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు రాజశేఖర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచి కథ వస్తే స్టార్ హీరో చిరంజీవి చిత్రంలోనైనా విలన్‌గా నటించడానికి సిద్ధమని ప్రకటించారు. ప్రస్తుతం పవన్ సాధినేని దర్శకత్వంలో ఒక సినిమా, ఐ.వి. శశి కుమారుడి దర్శకత్వంలో మరో సినిమా చేస్తున్నట్లు తెలిపారు.

అటు తమిళ నటుడు విజయ్ రాజకీయ ప్రవేశాన్ని స్వాగతించారు. ప్రజాదరణలో ఎంజీఆర్ తర్వాత అంతటి స్పందన విజయ్‌కే దక్కుతోందని ప్రశంసించారు. రాజకీయాలు ఎంతో ఖర్చుతో, సమయంతో కూడుకున్న వ్యవహారం కాబట్టి, ప్రస్తుతం సినిమాలపైనే దృష్టి పెడుతున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం మీద ఈ కార్యక్రమం ‘బైకర్‘ చిత్రంతో రాజశేఖర్ అందుకున్న విజయాన్ని అభినందించడమే కాకుండా, సినీ పాత్రికేయులతో ఆయనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613